


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 27-07-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 271 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి కావాలి

## పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం ఆదేశం

## అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్‌పై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: వ్యవసాయ, అనుబంధ శాఖలు (హార్టికల్చర్, అగ్రి ఇన్‌ఫ్రా), పశు సంవర్ధక శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, వాటి బలోపేతంపై చేపడుతున్న కీలక ప్రాజెక్టులపై సీఎం సమీక్షించారు. రెండో దశ పనులకు సిద్ధం కావాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి కావాలని, పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. మల్టీ పర్పస్ సెంటర్లు, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫిషింగ్ హార్బర్లు, బల్క్‌మిల్క్ కూలింగ్ సెంటర్లు తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు.

వీటన్నింటి కోసం దాదాపుగా రూ.16,236 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.

**మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు(ఎంపీఎఫ్‌సీ):**

రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండేందుకే రైతుభరోసా కేంద్రాల వద్ద మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు (ఎంపీఎఫ్‌సీలు), దీనిలో భాగంగా ఆర్బీకేల వద్ద 15 రకాల మౌలిక సదుపాయాలు డ్రై స్టోరేజీ, డ్రైయింగ్ ప్లాట్‌ఫాంలు, గోడౌన్లు, హార్టికల్చర్ మౌలిక సదుపాయాలు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, అసేయింగ్ ఎక్విప్ మెంట్లు. మార్కెట్ యార్డుల్లో నాడు-నేడు కింద పనులతో పాటు ఇ-మార్కెటింగ్ వీటన్నింటికోసం అంచనా ఖర్చు రూ.2930 కోట్లు

కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఆర్బీకేల స్థాయిలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు నియోజకవర్గాల స్థాయిలో ఫామ్ మెకనైజేషన్ (హైటెక్ హై వాల్యూ హబ్స్) ఏర్పాటుల్లు దశలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు, ఇదివరకే ప్రారంభం రెండో దశలో కింద సెప్టెంబరు నాటికి మరో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు, వీటిలో 500 హార్వెస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు మూడో దశలో భాగంగా డిసెంబరు నాటికి 4250 కమ్యూనిటీ సెంటర్లు, 535 హార్వెస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు మొత్తంగా 10,750 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, 1035 కంబైన్డ్ హార్వెస్టర్లు, 175 హబ్స్ ఏర్పాటు వీటికోసం దాదాపు రూ.2,134 కోట్లు అంచనా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల వల్ల రైతులకు అందుబాటులో పరికరాలు ఉంటాయి, కూలీల కొరత సమస్య తగ్గుతుంది తక్కువ ఖర్చుకే అందుబాటులోకి వ్యవసాయ ఉపకరణాలు ఉంటాయి వ్యవసాయ పరికరాల నిర్వహణ, వినియోగంపై నైపుణ్యాలు పెంచాలని సీఎం ఆదేశం.. ఐటీఐ, పాలిటెక్నికల్ ఎడ్యుకేషన్‌లో ఈ కోర్సులను ప్రవేశపెట్టాలని ఆదేశం దీనివల్ల గ్రామస్థాయిలో వ్యవసాయ యంత్రపరికరాల నిర్వహణ, వినియోగంపై నైపుణ్యం

తరువాయి 2లో..

## డిజైన్ల మార్పుతో...

# పెరిగిన పోలవరం హెడ్ వర్క్స్ వ్యయం

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు జల్ శక్తి మంత్రి జవాబు



న్యూఢిల్లీ : పోలవరం హెడ్ వర్క్స్ డిజైన్లలో జరిగిన మార్పుల వలన హెడ్ వర్క్స్ వ్యయం 5,535 కోట్ల నుంచి 7,192 కోట్లకు పెరిగినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని కేంద్ర జల శక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ సోమవారం రాజ్యసభలో వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ పోలవరం హెడ్ వర్క్స్‌లో డిజైన్ల మార్పు కారణంగా పెరిగిన అదనపు వ్యయాన్ని కేంద్రం భరించేది, లేనిది సూటిగా చెప్పకుండా జవాబును దాటవేశారు. 2014 ఏప్రిల్ 1 నాటికి పోలవరం ప్రాజెక్ట్ ఇరిగేషన్ పనులకు అంచనా వేసిన వ్యయాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదే. నిర్మాణ ప్రణాళికతోపాటు ప్రాజెక్ట్‌లోని వివిధ విభాగాలకు సంబంధించిన డిజైన్ల రూపకల్పన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రాజెక్ట్ డిజైన్లు గోదావరి జలాల ట్రైబ్యునల్ నియమ, నిబంధనలకు అనుగుణంగా ఉన్నవో లేదో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పరిశీలించి ఆమోదించిన మీదటే వాటిని ఆచరణలో పెట్టాల్సి ఉంటుందని మంత్రి షెకావత్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం ప్రాజెక్ట్‌లోని కొన్ని అంశాలకు సంబంధించిన డిజైన్లను సీడబ్ల్యూసీ మార్పులు చేసింది. మార్పుల కారణంగా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల ఎత్తు పెంచడం, పునాదుల లోతు పెంచడం, స్పిల్‌వేలోని అత్యంత లోతైన బ్లాకులలో కాంక్రీట్ గ్రేడ్‌ల పెంపు, ఎగువ కాఫర్ డామ్‌లో ఎడమ వైపు డయాఫ్రం వాల్‌తో కటాఫ్ నిర్మాణం, గేట్ గ్రూవ్స్‌లో చిప్పింగ్ పనులు, స్పిల్‌వేలో రెండో దశ కాంక్రీట్ పనుల నిర్వహణ పనులను అదనంగా చేపట్టవలసి వస్తోందని మంత్రి చెప్పారు.

**విశాఖలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుపై అధ్యయనం**

విశాఖపట్నంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ (ఎంఎంఎల్‌పీ) ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై ప్రాథమిక అధ్యయనం జరుగుతున్నట్లు రోడ్డు

తరువాయి 2లో..

## జమ్మదేవి పేట పంచాయతీ

# లోవ గవరవరం లో తీవ్ర విషాదం

- పెద్ద రేవు ఊబిలో కూరుకుపోయి నలుగురు చిన్నారులు మృతి
- శోక సముద్రంలో గ్రామస్తులు, కుటుంబీకులు



మృత్యువాత పడ్డ చిన్నారులతో కుటుంబీకులు, స్థానికులు

చోడవరం : వి.మాడుగుల మండలం జమ్మ దేవి పేట గ్రామపంచాయతీ లోవ గవరవరం గ్రామంలో సోమవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులు పెద్ద రేవు ఊబిలో కూరుకుపోయి మృత్యువాత పడ్డారు. మధ్యాహ్నం సుమారు రెండున్నర మూడు గంటల సమయంలో బట్టలు ఉతికే ఎందుకు పెద్దలతో కలసి నీలపు మహేందర్(7), వంతల వెంకట ఝాన్సీ(10), వంతల షర్మిల(7) వంతాల జాహ్నవి(11) వెళ్లి ప్రమాదవశాత్తు పెద్ద రేవు ఊబిలో కూరుకుపోయారు.

గమనించిన పెద్దలు సహాయక చర్యలు చేపట్టి వెలికి తీసినప్పటికీ జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. గిరిజన కుటుంబాలకు చెందిన నలుగురు చిన్నారులు ఒకే రోజున మృత్యువాత పడడంతో గ్రామంలోనూ, వారి కుటుంబాల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో

# ఏపీ అగ్రస్థానం

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి



నెల్లూరు: ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్త తరహా ఆలోచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమతో పాటు పరిసరాల అభివృద్ధి జరగాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో కోస్టల్ కారిడార్ ఉందని, రాబోయే రోజుల్లో పెట్టుబడులు బాగా వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమ ఏర్పాటుతో పాటు స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలని జీవో తెచ్చామని తెలిపారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగులు పర్మినెంట్ కావాలంటే

# ఆ పరీక్ష పాసవ్వాల్సిందే !



అమరావతి: గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పర్మినెంట్ కావాలంటే డిపార్టు మెంట్ పరీక్ష తప్పక పాస్ కావాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఐఎఎస్‌లు సహా అన్ని విభాగాల ఉద్యోగులకూ మొదట్నుంచీ ఈ విధానమే అమలవుతోందన్నారు. గ్రామవార్డు సచివాలయాల్లో నియమితులైన వారిలో ఎవరి ఉద్యోగాలూ పోవని హామీ ఇచ్చారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "ప్రొబేషన్ నుంచి

తరువాయి 4లో..






# టీడీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీ విజయం ఖాయం

## మంత్రి అవంతి శ్రీనివాసరావు



విశాఖపట్నం : జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో టిడిపి ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీ విజయం ఖాయమని, పది స్థానాల్లోనూ గెలుస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జరగనున్న జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై మంత్రి సోమవారం స్థానిక హెూటల్ లో వై.ఎస్.ఆర్ సీపీ కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమీక్షలో ముఖ్యఅతిథిగా శాసనమండలి చీఫ్ విప్, వైసీపీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 సాధారణ ఎన్నికల్లో, మొన్నటి కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ సాధించిన ఘన విజయం ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై ప్రజల అభిమానానికి, నమ్మకానికి నిదర్శనమన్నారు. కోర్టు ఉత్తర్వులతో నిన్న ఫలితాలు వచ్చిన ఏలూరు కార్పొరేషన్ విజయం ఈ విషయాన్ని మరోసారి నిజం చేసిందన్నారు. వైసిపి బలం, ప్రజాబలం చూసి ఏకగ్రీవం కావాల్సిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై టీడీపీ అధినేత చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మంత్రి మండిపడ్డారు. విశాఖ అభివృద్ధి పై ముఖ్యమంత్రికి ప్రత్యేక దృష్టి ఉందని హైదరాబాద్ ,చెన్నై, బెంగళూరు

తరువాయి 2లో..

# అప్పారి గోపాలకృష్ణ కి నివాళులు



విశాఖపట్నం : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వార్డు సీనియర్ నాయకులు అప్పారి గిరిబాబు తండ్రి కీ" శే. అప్పారి గోపాలకృష్ణ మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ హరివెంకట కుమారి,డిప్యూటి మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,14,15 వార్డుల కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్ రాజు, అప్పారి శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కళాశాలకు ఎస్ఏఎల్పిజి భారీ విరాళం

## - రూ 2.5 కోట్ల వ్యయంతో హాస్టల్ భవన నిర్మాణం




ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి సౌత్ ఏషియా ఎల్పిజి కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ భారీ విరాళం అందించింది. రూ 2.5 కోట్లతో మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు హాస్టల్ భవనాన్ని నిర్మించి ఇవ్వనుంది. ఏడు నెలల కాలంలో దీనిని నిర్మించి విశ్వవిద్యాలయానికి అందించనుంది. సోమవారం ఉదయం దీనికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, ఎస్ఏ ఎల్పిజి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, సిఈఓ ఎస్.ఏ క్రిష్ణన్‌లు భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ విరాళం ఏయూకు రావడం సాధ్యపడింది. భూమిపూజ అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఎస్ఏ ఎల్పిజి సంస్థ సామాజిక బాధ్యతగా ప్రభుత్వ రంగ సంస్థ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మహిళా విద్యను ప్రోత్సహించే విధంగా సహకారం అందించడం ఆహ్వానించదగిన విషయమన్నారు. విశ్వవిద్యాలయానికి ఇంతటి భారీ స్థాయిలో నిధులను అందిచడం పట్ల ఎస్ఏ ఎల్పిజి సిఈఓ ఏ.ఎస్ క్రిష్ణన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పరిపాలనా రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖ విద్య రంగానికి సైతం రాజధానిగా నిలుస్తోందన్నారు. చారిత్రాత్మకంగా తొమ్మిది దశాబ్దాల చరిత్ర కలిగిన ఏయూకు సహకారం అందిస్తున్న ఎస్ఏ ఎల్పిజి యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ వర్క్స్ డీన్ ఆచార్య వజీర్ మహ్మద్, చీఫ్ ఇంజనీర్ శంకర రావు, విభాగాధిపతులు, ఆచార్యులు, ఎస్ఏ ఎల్పిజి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**భవన ప్రత్యేకతలు....** ఎస్ఏ ఎల్పిజి సంస్థ ఏడు నెలల కాలంలో రూ 2.5 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాన్ని నిర్మించి ఏయూకు అందించనుంది. మూడు అంతస్థుల నిర్మాణంలో మెదటి అంతస్థులో 6572, రెండవ అంతస్థులో 6365, మూడో అంతస్థులో 6365 చదరపు అడుగులతో మెత్తం 19,302 చదరపు అడుగుల విస్తీర్ణంతో భవనం నిర్మిస్తారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపాల్



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆర్ట్స్-కామర్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న నాల్గవ సెమిస్టర్ పీజీ పరీక్షలను ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ సోమవారం ఉదయం పరిశీలించారు. సోషల్ సైన్స్ భవనంలోని పలు విభాగాలను ఆయన తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



**గాజువాక నియోజకవర్గం 64వ వార్డ్ కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న 65వ వార్డు జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు ఢిల్లీ**

# పర్యావరణ ప్రగతి పై దృష్టిని సారించండి

## - రోటరీ ఎలైట్ అధ్యక్షుడు మూర్తి




విశాఖపట్నం : పర్యావరణ ప్రగతికి పై దృష్టిని సారించాలని రోటరీ ఎలైట్ నూతన అధ్యక్షుడు జి .కె .మూర్తి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ లో డాక్టర్. డి .వి. ఎస్. రావు సారధ్యంలో ఎలైట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మూర్తి మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో పర్యావరణ ప్రాధాన్యత అందరికీ అర్థమైంది అన్నారు. పర్యావరణాన్ని, ప్రకృతి సంరక్షణ మన అందరి బాధ్యత అని రోటరీ సభ్యులకు పిలుపునిచ్చారు. డి .ఆర్ .ఎమ్. చేతన్ కుమార్ శ్రీవాత్సవ్, పీ.డీ.జీ. వరదారెడ్డి లు ఈ ఎలైట్ నూతన కార్యవర్గానికి అభినందలు తెలియజేస్తూ, సామాజిక చైతన్యం ఈ సభ్యులంతా భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఎలైట్ కార్యదర్శి వంశీ చక్రధర్ సారథ్యంలో నూతన కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోవిడ్-19 టీకాపై గీతం ఎన్.ఎస్.ఎస్.అవగాహన

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో కోవిడ్-19 టీకా ఆవశ్యకతపై ఎన్.ఎస్.ఎస్.వలంటీర్లు నగరంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం సోమవారం తేదీతో ముగిసింది. గీతం ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి పర్యవేక్షణలో గీతం వలంటీర్లు ఎండాడ, ఆరిలోవ, పూర్ణమార్కెట్, సింహచలం, గాజువాక, దువ్వాడ, ఎన్.ఎ.డి. జంక్షన్ తదితర ప్రాంతాలలో ఇంటింటికే తిరిగి కోవిడ్-19 టీకా వేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస రావు మాట్లాడుతూ కోవిడ్-19 టీకా పై అపోహలు వీడి ప్రజలందరూ విధిగా ప్రభుత్వ ఆరోగ్య కేంక్రదాలలో టీకా వేయించుకోవాలని సూచించారు. కుటుంబంలో పెద్ద వయుస్సు వారికి టీకా వేయించడం పట్ల యువత శ్రద్ధ తీసుకోవాలన్నారు.

గీతం ఎన్.ఎస్.ఎస్. వలంటీర్ల ద్వారా ప్రజలలో దీనిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు కోవిన్ పోర్టల్ ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారి పేర్లను కోవిడ్-19 టీకా నిమిత్తం నమోదు చేయించారు. విద్యార్థుల సేవా భావాన్ని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభినందించారు.

## 2వ డిప్యూటీ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

విశాఖపట్నం, :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో 2వ డిప్యుటీ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తేది. 23-07-2021న నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని, తదనుగుణంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు సంబంధించి 2వ డిప్యుటీమేయర్ ఎన్నిక కొరకు తేది.30-07-2021 ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ వారి సమావేశ మందిరం నందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమైనది. సదరు సమావేశమునకు హాజరు కావలసిందిగా అందరు వార్డు సభ్యులందరూ మరియు ఎక్స్ అఫీషియో సభ్యులకు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, విశాఖపట్నం వారి ద్వారా నోటీస్ అందజేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కావున కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియోసభ్యులందరూ తేది.30.07.2021న ఉదయం 11 గంటలకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశమందిరంనకు హాజరై 2వ డిప్యుటీ మేయర్ ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా కమిషనర్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# టీడీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీ విజయం ఖాయం

నగరాలకు దీటుగా విశాఖను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమన్నారు. ప్రజలకు పాదయాత్ర లో ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా రెండేళ్లలో జగన్ అమలు చేసారని మంత్రి అన్నారు. ఈ అభివృద్ధి చూసే టీడీపీ నేతలు ఓర్వలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వానికి అడుగు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ప్రత్యేక హెూదా పై తన ఎంపీల చేత రాజీనామా చేస్తామంటారు గాని చేయించరని, ఆయన ఒక పేపర్ టైగర్ గా

మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. జగన్ పేదలకు ఇళ్ళు ఇస్తుంటే లక్షా 80 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి చంద్రబాబు కారణమయ్యారనీ మంత్రి అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చంద్రబాబు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారని జగన్ మాత్రం వారు ఎదిగేలా పదవులు ఇచ్చారని అన్నారు. రేపటి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైసిపి కార్పొరేటర్లు పదిమంది గెలుపు ఖాయమన్నారు.. కార్పొరేటర్లు అందరూ మంగళవారం జరిగే ఎన్నికల్లో తమ ఓట్లు వైసీపీ అభ్యర్థులకు వేసి విజయం చేకూర్చాలని కోరారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 40 ఏళ్ళ సీనియార్టీ అని చెప్పుకునే చంద్రబాబు అభివృద్ధి నిరోధకడని, అభివృద్ధి కారకుడు ఎంతమాత్రం కాదని అన్నారు. వైసిపి బలం తెలిసికూడా కుట్ర రాజకీయాలు చేయడం ,నేతలను ప్రలోభాలకు గురి చేయడం మానుకోవాలని అన్నారు. రేపటి ఎన్నికల్లో పోటీ పెట్టకుండా ఉంటే ఆయన గౌరవం పెరుగుతుందని అన్నారు. ఈ సమీక్షలో నగర మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్నాథ్, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, వాసుపల్లి గణేష్ కుమార్, డిప్యూటీ మేయర్లు శ్రీధర్, సతీష్, వీఎంఆర్డీఏ చైర్ పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల, నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కె కె రాజు, వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీ ఎన్నికల అవగాహన సదస్సులో పాల్గొన్న కె.కె రాజు



విశాఖపట్నం : నేడు జీవీఎంసీలో జరగనున్న స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలకు సంబంధించి సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో సమావేశమై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి మరియు మాజీ శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ మేయర్ హరివెంకట కుమారి మరియు పలువురు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు.

## డిజైన్ల మార్పుతో... పెరిగిన పోలవరం హెడ్ వర్క్స్ వ్యయం

రవాణా శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ దేశంలోని 35 నగరాల్లో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల ఏర్పాటుకు ఆర్థిక వ్యవహాల కేబినెట్ కమిటీ ఆదేశించింది. లాజిస్టిక్ పార్కుల ఏర్పాటుకు గుర్తించిన నగరాలలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ ఉన్నాయి. ఎంఎంఎల్‌పీ అభివృద్ధి చేయడానికి ముందు ఆ ప్రాంతంలో సప్లై, డిమాండ్‌తోపాటు ఆచరణ సాధ్యతను అంచనా వేయడానికి ప్రాథమిక అధ్యయనం జరుగుతుందని మంత్రి తెలిపారు. విజయవాడలో ఎంఎంఎల్‌పీ ఏర్పాటుకు సంబంధించిన అధ్యయనం పూర్తయింది. ప్రస్తుతం అక్కడ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్‌కు ఆశించినంత డిమాండ్ లేనట్లు అధ్యయనంలో వెల్లడైందని మంత్రి చెప్పారు. ఇక విశాఖపట్నంకు సంబంధించి ఈ తరహా ప్రాథమిక అధ్యయనం కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

### పడో పర్దేష్‌తో 9,389 మైనార్టీ విద్యార్థులకు లబ్ధి

పడో పర్దేష్ పథకం కింద 2018-19 నుంచి 2020-21 వరకు 9,389 మంది మైనారిటీ విద్యార్థులు లబ్ధి పొందినట్లు మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ముక్తార్ అబ్బాస్ నక్వి తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ పడో పర్దేష్ పథకం కింద ఏటా 400 మంది మైనారిటీ విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ గడచిన మూడేళ్ళలో ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థులందరికీ పథకాన్ని విస్తరింపచేసినట్లు చెప్పారు.

# ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి కావాలి

ఉన్న మానవ వనరులు అందుబాటులో ఉంటాయన్న ఏ యంత్ర పరికరం ఎంత అద్దెకు లభ్యమవుతుందన్న విషయాన్ని ఆర్బీకేల్లో ప్రదర్శించాలని సీఎం ఆదేశం ఈ విషయంలో రైతులతో ఏర్పడ్డ రైతుసలహామండలి అభిప్రాయలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలనిఅధికారులకు స్పష్టం చేసిన, పాల ఉత్పత్తి అధికంగా ఉన్న ప్రాంతాల్లో సంబంధిత పరికరాలున్న కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను పెట్టాలని సీఎం ఆదేశం సీడ్ కమ్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్స్ రాష్ట్రంలో 33 చోట్ల సీడ్ కం మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం కొన్ని చోట్ల అవసరాన్నిబట్టి ఒకటికి మించి యూనిట్ల ఏర్పాటు ఇప్పటికే యూనిట్ల ఏర్పాటుకు దాదాపు పూర్తైన స్థలాల గుర్తింపు సీఎంకు వివరాలు అందించిన అధికారులు ఏఎంసీలు బీఎంసీలు జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు ఏర్పాటు, వీటికోసం అంచనా వ్యయం రూ.4,190 కోట్లు సెప్టెంబరులో ఆసరా ఇవ్వబోతున్నాం ఇప్పటికే చేయూత కింద డబ్బు ఇచ్చాం. ఈ డబ్బు మహిళల సుస్థిర ఆర్థికాభివృద్ధికి దోహదపడాలి, కోరుకున్న వారికి ఆవులు, గొర్రెలు పంపిణీ చేయాలి అధికారులకు సీఎం ఆదేశం.

# అప్పన్న ను దర్శించుకున్న మాజీ మంత్రి బాలరాజు



సింహాచలం:శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని సోమ వారం నాడు మాజీ మంత్రి వైసీపీ నాయకుడు పసుపులేటి బాలరాజు కుటుంబ సమేతముగా దర్శించుకున్నారుసింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలుకగా స్వామి దర్శనం అనంతరం వీరికి వై దికులు వేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని కోరుతూ

## లంకెలపాలెంలో నిరసన కార్యక్రమం




పరవాడ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షులు గట్టుముక్కల రఘురామ కృష్ణరాజు అదేశాలు మేరకు రాష్ట్రంలో పెరి గిన పెట్రోల్ మరియు డీజల్ ధరలను తగ్గించాలనీ కోరుతూ అనకాపల్లి పార్ల మెంటరీ టిఎన్ టియుసి కమిటీ మరియు నియోజకవర్గ ఇంచార్జిల అధ్వర్యంలో లంకెలపాలెంలో హైవే దగ్గర సోమవారము ఉదయం 9గంటలుకు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి టిడిపి ఇంచార్జి బండారు అప్పల నాయుడు 79వ వార్డు కార్పోరేటర్ రౌతుశ్రీనువాసురావు సంఘీబావం తెలిపారు. అనంతరము బండారు మాట్లడుతూ పెంచిన డీజిల్, పెట్రోల్ దరలును వెంటనే తగ్గించాలనీ డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్‌టియుసి అధ్యక్షులు రొంగలి గోపాలకృష్ణ, అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కొండబాబు, అనకాపల్లి పార్లమెంటరీ తెలుగుయువత అద్యక్షులు బుజ్జిరాజు, మాజీ ఎంపీపీ గండి దేముడు, తెలుగుదేశంపార్టి నాయకులు, కార్యకర్తలు, అటో యూనియన్లు, ట్రాన్స్ పోర్టు యూనియాన్లు మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల హరిత రాయబారులకు సకాలంలో జీతాలు చెల్లించాలి



సబ్బవరం : గ్రామపంచాయతీ కార్మి కుల హరిత రాయబారులకు సకాలంలో జీతాలు అందక కార్మికులఇబ్బంది పడు తున్నారని సిఐటియు నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారము సీఐటీయూ నాయకులు ఆధ్వర్యంలో ఎంపీడీవో రమేష్ నాయుడుకు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం లో పంచాయితీ కార్మికుల హరిత రాయ బారుల సకాలంలో జీతాలు చెల్లించలేదని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు కోరారు నవత బడి జీతాల చెల్లించకపోతే కార్మికులు ఏమి తిని పొందుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం జీతాలు పెంచిందని అవి కూడా కార్మికులకు అందేలా చేయాలని వారు కోరారు టెండర్ల తో సంబంధం లేకుండా కార్మికులను ఉద్యోగాల్లో కొనసాగించాలని పోరాడు ప్రభుత్వము సకాలములో జీవితాలు చెల్లించకపోతే కార్మికులు పోలవరం ఉన్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు ఉప్పాడ సత్యవతి, పెంటారరావు, అప్పారావు, కె.వెంకటి, గౌరీ పాల్గొన్నారు.

# ఎస్.ఓ.ఎస్.చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ బలోపేత కార్యక్రమం లో భాగంగా

## నిరుపేద కుటుంబాలకు డ్రై రేషన్ పంపిణీ




భీమునిపట్నం: మెట్రో వాయిస్ ప్రతినిధి ఎస్.ఓ.ఎస్.చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ బలోపేత కార్యక్రమం వారు భీమునిపట్నం రాయప్పాలెం పరిధిలోని నిరుపేద కుటుంభాలు వితంతువులకు, వంటరి మహిళలు కోవిడ్ 19 ఉపశమనం కోసం కిరాణా సామానులు డ్రై రేషన్ సుమారు 129 కుటుంబమాలకు భీమిలి జోనల్ కమిషర్ వెంట రమణ. చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఓ ఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు కరోనా సమయంలో పేద కుటుంబాల మహిళల కు పౌష్టిక ఆహారం అంది తద్వారా ఆరోగ్యాన్ని పెంచుకోవాలని పిల్లని మంచి వాతావరణం లో పెంచాలని ఎస్ ఓ ఎస్ చేస్తున్న వివిధ ఉపాది అవకాశాలు విద్యా అవకాశాలు సద్వినియోగం చేసు కోవాలనీ చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి 1500 విలువ చేసే కిరాణా సామానులు సుమారు లక్షా తొంభై మూడు వేల ఐదు వందల విలువ గల సామానులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయం టిపీఓ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జ్ కె.దుర్గ రాజ్, కో-ఆర్డినేటర్ వి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతులకు ఎల్లప్పుడు హెరిటేజ్ సేవలు

## - మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : హెరిటేజ్ డెయి రీకి పాలు సరపరా చేసే పాడి రైతులకు ఎల్లప్పుడు హెరిటేజ్ సేవలు అందిస్తుందని మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. ఆదివారం మండలంలో రామన్నపాలెం గ్రామా నికి చెందిన డి అప్పలనాయుడు ఆవు ఇటీవల మృతి చెందడంతో ఆయనకు 50 వేలు రూపాయల నగదును మేనేజర్ కూండ్రపు శేషు అందజేశారు.

ఈ సందర్భంగా మేనేజర్ శేషు మాట్లాడుతూ పాలుకు అన్ని డెయిరీల కంటే అధిక ధర చెల్లిస్తూ...

పాడిరైతులకు అండగా డెయిరీ ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ చిన్న రాము, ఆర్ రాము, కిషోర్, దేవు దమ్మ, దేవుడు, నాయుడు తదితర రైతులు పాల్గొన్నారు.

# బీజేపి ఢిల్లీ పర్యటన విజయవంతం



గాజువాక : ఈనెల 21న బీజేపి రాష్టృ అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు, ఏమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ ల నాయకత్వంలో ఉక్కు నిర్వసితులతో కలిసి ఢిల్లీ ప్రయాణం విజయవంతం అయిందని బిజెపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు తెలిపారు. సోమవారం గాజువాక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఊక్కునిర్వాసిత కుటుంబాలకు ఒక్కొక్క ఆర్ కార్డు దారుడికి కోటి రూపాయలు లేదా 1000 చ.గ నివాస స్తలం ఇవ్వాలని చదువుకున్న యువతులకు ఉద్యోగం కల్పించి న్యాయం చేయలంటూ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి కేంద్ర ఉక్కు మంత్రి రామచంద్ర ప్రసాద్ సింగ్ కి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి రాజ్య సభ సభ్యులు జి.వి.ఎల్ నరసింహారావుకి వినతి పత్రం అందజేశామని దీనిపై వారు సానుకూలంగా స్పందించారని కే.ఎన్.ఆర్ చెప్పారు. ఉక్కు నిర్వాసితుల న్యాయం కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు, జివిఎల్ , ఎమ్మెల్సీ మాధవ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు, ఉక్కు నిర్వసితులకు అండగా ఉంటాం అని బిజెపి గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నర్సింగ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొండా యల్లాజీ, గోలి.శంకర్రావు, నాగేశ్వరరావు ,తులసీదాస్ ,కిల్లాని ముసలయ్య, మహిళ నాయకురాలు రోహిణి,లలిత , పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియూ ఆఫీస్ వద్ద సీపీఎం జ్యూట్ శాఖ సమావేశం



భీమునిపట్నం : చిట్టివలస సిఐటియూ ఆఫీస్ వద్ద సిపిఎం జ్యూట్ శాఖ సమావేశం సోమ వారం నిర్వహించారు. ఈ సభలో గత మూడున్నర సంవత్సరాల నుంచి కార్యక్రమాల సమీక్ష భవిష్యత్తు కర్తవ్యాలు చర్చించడం జరిగింది దేశంలో గాని రాష్ట్రంలో గానీ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు అలాగే జీ వి ఎం సి లో ఆస్తి పన్ను చెత్త పన్ను తదితర పనులపై భవిష్యత్తు పోరాటానికి కార్యచరణ ఇప్పటివరకు పేద ప్రజలకు జివిఎంసి పరిధిలో ఒక్కరు కూడా ఇల్లు రాలేదని దీనిపై కూడా ప్రజలను సమీకరించి పోరాటం చేయాలని, జీవీఎంసీ ఒకటో వార్డు పరిధిలో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ రైతు బజారు మంచినీరు ట్రీట్మెంట్ ప్లాంట్ స్మశాన వాటిక మరమ్మతులు తదితర సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం వెంటనే పై సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ శాఖ డిమాండ్ చేసింది. ఈ శాఖ నూతన కార్యదర్శిగా మూలకుద్దు గ్రామానికి చెందిన చల్ల అప్పారావుని శాఖ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి భీమిలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రవ్వ నర్సింగరావు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

# నీతోనే నేనూ ..!

### - భార్య మరణం తట్టుకోలేక రెండు గంటల వ్యవధిలో భర్త మృతి

### - ఆరిలోవ దుర్గాబజార్ వద్ద ఘటన



విశాఖపట్నం : పెద్దల సమ్మతితో బంధుమిత్రుల సమక్షంలో ఎంతో ఆర్భాటంగా వివాహము చేసుకుంటున్న దంపతులు,ప్రేమించి పెద్దలను ఎదిరించి మరీ వివాహం చేసుకొని కొన్ని రోజులు గడవక ముందే పెళ్లి పెటాకులు చేసుకుంటున్న జంటలు ఇప్పుడు మనకు ఎక్కువగా కనిపిస్తున్నారు. పెళ్లి చేసుకొని ఎంతో అన్యోన్యంగా కలకాలం జీవించే భార్యభర్తలు అరుదుగానే ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి అరుదైన జంట ఆరిలోవ దుర్గాబజార్ వద్ద ఆదివారం సాయంత్రం కేవలం రెండు గంటల వ్యవధిలో కన్నుమూసిన ఘటన చోటుచేసుకుంది. తొలుత చింతలపూడి నాగయ్యమ్మ (67) అనారోగ్యంతో మృతి చెందగా భార్య మరణాన్ని తట్టుకోలేక భర్త సాంబమూర్తి(75) మరణించారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ దంపతుల సంసార జీవితం ఎంతో అన్యోన్యంగా సాగిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆస్తుల కోసం, ఉద్యోగం కోసం, అక్రమ సంబంధాల కోసం,తుదకు ఫించన్ కోసం సైతం భర్తను భార్య..,భార్య భర్తను నిర్దాక్షిణ్యంగా అంతమొందిస్తున్న ఈ రోజుల్లో భార్య మరణాన్ని తట్టుకోలేక రెండు గంటల వ్యవధిలో భర్త మరణించడం ఆ పుణ్య దంపతుల ప్రేమానురాగాలు ఎంత బలమైనవో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

# 39వార్డ్ లో 500 మందికి

## నెల్లూరు ఆనందయ్య మందు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: 39వార్డ్ పరిదిలో వన్ టౌన్ ఏరియా, కురుపాం మార్కెట్ దగ్గరలో నివసిస్తున్న మంద వాసంతి భర్త క్రీ.శే.మంద రాజేష్ మే '2021 లో కరోనా వల్ల చనిపోయారు. చనిపోయిన రాజేష్ జ్ఞాపకార్ధం గా నియోజకవర్గంలో 500 మంది కుటుంబాలకు నెల్లూరు నుండి ఆనందయ్య మందు ను చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా ట్రీట్మెంట్ ఆరోగ్యశ్రీ చేర్పించిన ఘనత పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు ఆషాకిరణం, ఆశాజ్యోతి, అపద్భాంధవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి కే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే 39వార్డ్ కార్పోరేటర్ సాదిక్, 32వార్డ్ కార్పోరేటర్ కందుల నాగరాజు, వార్డ్ ఇంచార్జ్ కొల్లి సింహాచలం, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



**విశాఖ సిటీ టూ టౌన్ క్రైమ్ ఎస్ఐ గా కె. శ్రీను సోమవారం ఉదయం బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా క్రైమ్ సిబ్బంది ఆయన్ను కలిసి అభినందనలను తెలిపారు.**



**విశాఖ సిటీ ఆనందపురం లా అండ్ ఆర్డర్ ఎస్ఐ గా కె.శ్యామ్ సుందర్ సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.**

# విజయభాను సంపాదకీయం

## తరుణీ తరుణం

'పలుకే బంగారమాయె, పిలిచిన పలుకవేమి..' అంటూ రాముడిని తలుచుకొని బాధపడతాడు భక్త రామదాసు. పలుకు బంగారమైందీ అంటే అత్యంత విలువైందిగా మారిపోయిందని! భారతీయులకు బంగారమంటే మోజు. ప్రత్యేకించి మహిళలు బంగారమంటే మురిసిపోతారు. అందుకేనేమో సీతమ్మ తల్లికి రామదాసు ఆభరణాలు చేయించాడు. 'సీతమ్మకు చేయిస్తిని చింతాకు పతకము రామచంద్రా, ఆ పతకానికి పట్టె పదివేల వరహాలు రామచంద్రా' అని చెప్పుకొంటాడు. ఒకప్పుడు పురుషులు కూడా ఆభరణాలు ధరించేవారు. ఒంటినిండా నగలు ధరించడం పూర్వకాలంలో సాధారణం. ఇప్పుడిప్పుడు పురుషులు మళ్ళీ ఒకటి అరా ఆభరణాలు ధరించినా నగలంటే మహిళలకే ఎక్కువ ఇష్టం. ఇప్పుడు బ్యాంకు ఖాతాలు వచ్చాయి కానీ, ఒకప్పుడు ఉంగరాలు, దండ కడియాలు ఉంటే వృద్ధాప్యంలో భద్రత ఉన్నట్టు.

ఒంటినిండా ఎన్ని రకాల ఆభరణాలు ధరించేవారో భాగవతంలో పోతన వర్ణన చూస్తే అర్థమవుతుంది. 'రవి బింబం బుపమింప బాత్రమగు ఛత్రంబై, శిరోరత్నమై/ శ్రవణాలంకృతియై గళాభరణమై సౌవర్ణ కేయూరమై/ ఛవిమత్కంకణమై కటిస్థలి నుదంచ ద్ఘంటయై నూపుర/ ప్రవరంబై పదపీఠమై వటుడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్' అంటూ వామనుడు ఇంతింతై పెరిగే కొద్దీ సూర్యుడు అతడికి ఏయే ఆభరణాల మాదిరిగా కనిపించాడో వర్ణించాడు. మొదట శిరోమణిగా, మకర కుండలంగా, కంఠాభరణంగా, భుజకీర్తిగా, కంకణంగా, మొలలో గంటగా, కాలి అందెగా సూర్యుడు భాసిల్లాడట! ఉత్తరాదిలో మగువల నిండైన అలంకారాన్ని 'సోలా శృంగార్' అంటారు. పాపిటలో సింధూరం, బొట్టు, కాటుక, మైదాకు, పారాణి మినహాయిస్తే మిగతా అలంకారాలన్నీ ఆభరణాలే. పట్టా గొలుసులు, మట్టెలు వెండివి, మిగతావన్నీ బంగారువే. ముక్కు పుడక, చెవి పోగులు, కంఠాభరణం, కంకణాలు, గాజులు, వడ్డాణం మొదలైనవన్నీ సహజ సౌందర్యాన్ని మరింత మెరిపిస్తాయి. దుద్దులు, లోలాకులు, గున్నాలు.. ఒక్కో ఆభరణంలో ఎన్నో వైవిధ్యాలు!

కరోనా హెచ్చుతగ్గుల మాటెలా ఉన్నా, గతేడాది ఆగస్టులో శిఖర స్థాయికి చేరుకున్న బంగారం ధర దక్షిణం వైపుగా జారుకుంటూ వస్తున్నది. తాజా బడ్జెట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దిగుమతి సుంకాన్ని తగ్గించి ఆడపడచులకు ఆనందాన్ని పంచారు. బంగారం హెచ్చుతగ్గులకు అంతర్జాతీయ స్థాయిలో చాలా కారణాలుంటాయి. ఇతర కరెన్సీలతో పోలిస్తే, డాలర్ బలపడినప్పుడల్లా బంగారం డీలా పడుతుంది. ఇప్పుడు అమెరికాలో డాలర్‌తోపాటు, బాండ్ లాభాలు కూడా ప్రభావం చూపుతున్నాయి. ఈక్విటీలపై జనం మోజు పెరిగింది. ఈ కారణాలన్నీ బంగారం ధర తగ్గడానికి కారణమంటున్నారు. బంగారంలో మదుపు చేసిన పెద్ద మనుషులకు ఇది బాధ కలిగించవచ్చు. కానీ స్వర్ణం ధర తగ్గడం మహిళలకు సంతోషకరమే కదా! కారణాలు ఏవైనా తరుణులకు ఇది మంచి తరుణం!



గ్రేటర్ విశాఖ జోన్ 5 జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని స్థానిక జీవీఎంసీ 54వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కార్తీక్ (కుట్టా) మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వార్డులలో పారిశుధ్యం, మౌలిక వసతులపై ఆయనతో చర్చించారు. వార్డు అభివృద్ధికి దోహదపడాలని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌ను కార్తీక్ కోరారు. ఆయనతో పాటుగా వై ఆదినారాయణ కలిసి అభినందనలు తెలిపారు.

## సుగరఫ్యాక్టరీ కార్మికుల కి వెంటనే జీతాలు ఇవ్వండి.. అఖిలపక్షం

*- మంగళవారం అఖిలపక్షం తో జేసీ సమావేశం !*



విజయనగరం : భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల, కార్మికుల, రైతుల సమస్య ల పై ఫ్యాక్టరీ చైర్మన్,జిల్లా జాయింట్ కలెక్టర్ కిషోర్ వెంటనే స్పందించాలని కోరినట్టు అఖిలపక్షం నేతలు లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పి.కామేశ్వరావు,జామి మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బండారు పెదబాబు,కార్మిక సంఘం నాయకుడు కృష్ణంరాజు, తెలిపారు సోమవారం జామిలో విలేకరులతో మాట్లాడుతూ గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జేసీ కిషోర్ ని కలసి ఆదివారం జామిలో జరిగిన చెరకు రైతుల సమావేశం,తీర్మానా ల వివరాలు అందచేసామని, రైతులు పడుతున్న ఆందోళన అర్థం చేసుకోవాలని కోరామని జీతాలు అందక కార్మికులు చచ్చి పోతుంటే యాజమాన్యం కనీసం పట్టించుకోకుండా ఉండటం సరికాదని,వెంటనే చెరకు రైతులతో మహాజన సభ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామని,అన్ని విషయాలు వివరాలు తో తెలుసుకున్న జేసి కిషోర్ మంగళవారం సాయంత్రం అఖిలపక్షం తో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అఖిలపక్షం నేతలు తెలిపారు.

రైతులకు,కార్మికులకు ధన్యవాదాలు!!

భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఆదివారం జామిలో నిర్వహించిన చెరకు రైతుల సదస్సులో పెద్ద సంఖ్యలో రైతులు, కార్మికులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు పాల్గోవడం తమకు ఎంతో సంతోషం కలిగించిందని సమావేశం ముగిసిన తర్వాత కూడా చాలా మంది రైతు సోదరులు ఫోన్ ద్వారా అనేక సమస్యలు అఖిలపక్షం దృష్టి కి తీసుకువచ్చారని, సమావేశంలో పాల్గొన్న అందరికీ అఖిలపక్షం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్రతినిధులు తెలిపారు.

## అభ్యర్థులకు దిశానిర్దేశం చేయండి

*- ఉమారెడ్డి వెంకటేశ్వరులు ని మర్యాద పూర్వకంగా కలిసిన నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు*



విశాఖ సిటీ : నేడు జరగనున్న గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికల సందర్భంగా సభ్యులు అందరికి అవగాహన కల్పించడానికి విశాఖపట్నంకు విచ్చేసిన కేంద్ర మాజీ మంత్రి, శాసనమండలి మాజీ చీఫ్ విప్,మరియు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమారెడ్డి వెంకటేశ్వరులు ని మర్యాద పూర్వకంగా కలిసి నేడు జరగబోవు ఎన్నికలకు సంబందించిన పలువిషయాలను ఆయనతో చర్చించి అభ్యర్థులకు దిశా నిర్దేశం చేయవలసినదిగా కోరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు.



విశాఖపట్నం పర్యటనలో ఉన్న కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానం చేసిన గ్రేటర్ విశాఖ 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు



*ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుని అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్ నాథ్తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు) ..*

## జీవో నెంబర్ 3 పై మేమె తక్షణమే రద్దు చేయాలి

**- జేఏసీ ఆధ్వర్యంలో హుకుంపేట ఒకరోజు నిరాహార దీక్ష**

హుకుంపేట : జీవో నెంబర్ 3పై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలని, ఈరోజు హుకుంపేట లో నిరాహార దీక్ష చేయడం జరిగిందని, భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ నియమాలను అనుసరించి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలచేయాలని, జీవో నెంబర్ 3 ని చట్టం రూపంలో తీసుకురావడానికి ఆదివాసి ప్రజాప్రతినిధులు సంపూర్ణ బాధ్యత తీసుకోవాలని, ప్రజా ప్రతినిధులు ఆదివాసేతరులకు బినామీ /తొత్తులుగా ఉండకూడదని ,ఈ సందర్భంగా జేఏసీ హెచ్చరించారు. గ్రామాల్లోకి JAC ఉద్యమాన్ని తీసుకు వెళ్తాం ఆదివాసి హక్కుల ఉల్లంఘన నుంచే వారి భరతం పడతామని , ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రొబ్బి నాగభూషణం రాజు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసి రాష్ట్ర అధ్యక్షులు , కిల్లో గంగన్న పడాల్ ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జేఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి, సోనాయి గంగరాజు జేఏసీ జేఏసీ రాష్ట్ర నాయకులు , రామారావు దొర జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ . సలహాదారులు కోర్ర మార్కండేయులు, బట్టి చిన్నారావు , కో కన్వీనర్ లో మాధవరావు, అనిల్, కుమార్ ,బాలు ,జగదీష్, సూర్యనారాయణ, రేగం కామేష్ సర్పంచ్ , రాజబాబు ,కొండల్ రావు గురుదొరా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



వైకాపా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసిన వీ.ఎమ్.ఆర్.డి.ఏ చైర్ పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, చిత్రం లో మంత్రి అవంతి శ్రీనివాస్, అక్కరమాని వెంకటరావు ఉన్నారు.

### గ్రామ సచివాలయ ఉద్యోగులు పర్మినెంట్ కావాలంటే

# ఆ పరీక్ష పాసవ్వాల్సిందే !

పర్మినెంట్ అయ్యేందుకు నిబంధనల మేరకే పరీక్ష ఉంటుంది. పరీక్ష పాస్ కాకపోతే ప్రొబేషన్ పొడిగిస్తారు. పరీక్ష పాసైన వెంటనే ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తారు. సచివాలయ ఉద్యోగులకు డిపార్టుమెంటల్ టెస్టు తప్ప మరో పరీక్ష ఉండదు. గ్రామ వార్డు సచివాలయాల్లో ఏ ఒక్కరి ఉద్యోగం పోదు.. ఉద్యోగ భద్రతకు ఎలాంటి ఢోకా లేదు" అని వివరించారు.

ఇక రాజధాని అమరావతిలో వైకాపా నేతలే రహదారి కంకర అమ్ముకుంటున్నారని వస్తున్న ఆరోపణలను సజ్జల ఖండించారు. అవన్నీ అవాస్తవాలని ఆరోపించారు. రోడ్డుకు వేసిన కంకర అమ్ముకునే వారిని పట్టుకుని అప్పగించి ఉండొచ్చు కదా? అని ప్రశ్నించారు. "జగన్ రాకతో అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు తగ్గాయి. అమరావతిలో దోపిడీ దారుల ఆదాయం తగ్గింది. బహుశా వారే కంకర అమ్ముకుని ఉండొచ్చు. తెదేపా హయాంలో కనీసం కరకట్టనూ విస్తరించలేదు. రైతులకు కౌలు పెంచింది, కరకట్ట నిర్మిస్తున్నది సీఎం వైఎస్ జగనే. తెదేపా హయాంలో అమరావతిలో లక్షల కోట్లు అక్రమాలు జరిగాయి. రాజధాని రైతులను తెదేపా నేతలు మళ్లీ రెచ్చగొట్టి, భ్రమల్లో పెట్టాలని చూస్తున్నారు. రూ. వందలకోట్లు దోచుకున్న వారి కలలను సీఎం జగన్ ఛిన్నాభిన్నం చేశారు. లక్షల మంది పేద ప్రజలకు సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. రహదారులపై గుంతలు పడ్డాయని తెదేపా వారు ఎక్కడపడితే అక్కడ ఉద్యమాలు చేస్తున్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న రహదారులన్నీ తెదేపా హయాంలో దెబ్బతిన్నవే. తెదేపా హయాంలో పడిన గుంతలను పూడ్చేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారు. రహదారులపై పడిన గుంతలను చంద్రన్న గుంతలు అనాలి. రోడ్ల నిర్మాణానికి రూ.2 వేలకోట్లతో ప్రభుత్వం టెండర్లను పిలిచింది. వర్షాలు అయిపోయాక రహదారి పనులు ప్రారంభమవుతాయి. రాయలసీమ లిఫ్టుపై తెదేపా వైఖరి ఏంటో చంద్రబాబు చెప్పాలి. ఆయన హయాంలోనే పాలమూరు రంగారెడ్డి తెలంగాణ కట్టింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకునేందుకు గతంలో ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్ దీక్ష చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు అడ్డుకునేందుకు తెదేపా ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి. రాయలసీమకు ఏవిధంగా అన్యాయం జరుగుతుందో జనంలోకి వెళ్లి తెదేపా నేతలు చెప్పాలి. లిఫ్టు వల్ల రాయలసీమకు ఎక్కడా అన్యాయం జరగడం లేదు. తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తీసుకెళ్లాలని కాలువలు వెడల్పు చేయాలని సీఎం నిర్ణయించారు" అని అన్నారు.

**సంక్షోభం ఎదుర్కొనేందుకు జగన్ 16గంటలు పని చేస్తున్నారు!**

ఎవరికైనా అవసరాలు పెరిగినప్పుడే వనరులకు మించి అప్పు చేస్తారని చెప్పిన సజ్జల కేంద్రం అడ్డగోలుగా అప్పులు చేయడం లేదా? కాదని భాజపా నేతలు చెప్పమనండి అంటూ మండిపడ్డారు. 'రాష్ట్ర విభజన అనంతరం రూ.90 వేల కోట్లతో చంద్రబాబు పాలన ప్రారంభమైంది. చంద్రబాబు దిగిపోయే ముందు మాకు రూ. 2 లక్షల 60 వేల కోట్లు అప్పు, రూ.60 వేలకోట్లు పెండింగ్ బిల్లులు అప్పగించారు. సంక్షేమం అభివృద్ధి పథకాలు అమలు చేసేందుకే అప్పులు చేయాల్సి వస్తోంది. అప్పు చేయకపోతే డబ్బు ఎక్కడి నుంచి తెస్తాం.. ప్రింట్ చేసుకుంటామా.. మేము అప్పు తెచ్చిన ప్రతి పైసాకు సంపద సృష్టి జరుగుతోంది. బడుగుల జీవితంలో ప్రగతి వస్తోంది. కొవిడ్‌తో రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గింది. 20-30 వేల కోట్లు అదనంగా పెట్టాల్సి వస్తోంది. కరోనా వల్ల రాష్ట్రంలో సంక్షోభం భయంకరంగా ఉంది. సంక్షోభం నుంచి ఎలా బయటపడాలా? అని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు. సంక్షోభం సమర్థంగా ఎదుర్కొనేందుకు రోజుకు 16 గంటలు పాటు కష్టపడి పనిచేస్తున్నారు. ధరల పెరుగుదలపై మమ్మల్ని నిలదీసే నైతిక హక్కు తెదేపాకు లేదు. చంద్రబాబు హయాంలో జరిగిన మాఫియా పాలనను ప్రజలు మరచిపోలేదు. మత పరంగా రెచ్చగొట్టేందుకు భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. పోలవరం సహా రావాల్సిన నిధులను రప్పించేందుకు జీవీఎల్ సహా నేతలు చర్యలు తీసుకోవాలి. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రప్పిస్తే భాజపా నేతలకు మంచి జరుగుతుంది' అని సజ్జల చెప్పుకొచ్చారు.



భారతీయ జనతాపార్టీ 48వ వార్డ్ కార్యవర్గ సమావేశం ఇందిరానగర్- 3 లో పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యం అతిథి గా 48 వ వార్డ్ ఇన్ ఛార్జ్ ఒమ్మి. నారాయణ రావు , వార్డ్ అధ్యక్షులు గంకల అప్పారావు సమక్షంలో కార్యవర్గ సమావేశం జరిగింది. వార్డ్ అధ్యక్షులుగా గంకల అప్పారావు, వార్డ్ ఇన్చార్జ్ ఒమ్మి. నారాయణ రావు, జనరల్ సెక్రటరీ సమ్మింగి. అనిల్ మరియు కార్యకర్తలు రొంగాలి. మహేశ్వరరావు, కర్రీ. కృష్ణ, శ్రవణ్ కుమార్, కడగల. స్వామి, రాజు, ప్రశాంత్, నూకరాజు, రెడ్డి రాజేష్, ఈశ్వర్రావు, మల్లు నాయుడు, సత్తిబాబు తదితరులు పాల్గున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



సబ్బవరం : గత నెలలో అమృతపురం గ్రామంలో కరోనా భారిన పడి నిరుపేద కుటుంబానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన వడిసెల శ్రీను ఆకస్మి కంగా మృతి చెందారు. సోమవారం మన గౌరవ శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఏఏ టీమ్ (అన్నంరెడ్డి అధీప్ రాజ్ టీమ్) ప్రతినిధి సురేష్ రాజ్ సమకూర్చిన 25000/- చెక్ ను ఎమ్మెల్యే వారి కుటుంబానికి అందజేశారు. ఆ కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, పాలిసెట్టి సురేష్, సింగంపల్లి శ్రీను, సన్యాసయ్య, ఐడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ద్రోణంరాజు శ్రీవాత్సవ



విశాఖపట్నం : డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని సర్క్యూట్ హౌస్ లో సోమవారం స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు తనయుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కె.నరసింహమూర్తి, కావురు చరణ్ కుమార్, ఉరికిటి నారాయణరావు, వేదుల హనుమంతరావు, శంకర్ నీల్, సుబ్రమణ్యం, టిఎస్‌కె.అరుణ్ కుమార్, కొణతాల శ్రీను, లింగం శ్రీను, కోటా రమేష్, సిటీ మోటార్స్ వెంకటేశ్వరరావు, సత్యన్నారాయణ, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనా కార్యక్రమం

భీమునిపట్నం : నేషనల్ సఫాయి కర్మచారీస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ న్యూఢిల్లీ వారిచే భీమునిపట్నం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పీపుల్ పవర్ సౌజన్యంతో భీమిలి లో గల పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రత పాటించడం వ్యక్తిగత పరిశుభ్రత వ్యక్తిగత భద్రతా పరిమాణాలు అలాగే ఆరోగ్యం కాపాడుకోవడం గురించి అలాగే రక్షణ సాధనాల అవగాహన కల్పించడం మరియు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది దీనిలో భీమునిపట్నం శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని సూచించారు.

# 27వ వార్డులో వాక్సినేషన్ మెగా డ్రైవ్

సుమారు 600 మందికి వాక్సినేషన్ ప్రక్రియ



విశాఖపట్నం : 27వవార్డు నెహ్రూబజార్ వద్ద ఎలిమెంటరీ స్కూల్ లో సోమవారం వాక్సినేషన్ మెగా డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న గొలగాని వీరారావు బుజ్జి. సుమారు 600 మందికి వాక్సినేషన్ చేయడం జరిగింది అని కార్పొరేటర్ వీరారావు బుజ్జి తెలియజేశారు. 5 సంవత్సరాలు లోపు పిల్లలు ఉన్న తల్లులు కు, 45 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషులకు 1,2 దోసులు వ్యాక్సిన్ చెయ్యడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గజపతినగరం ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకు వద్దాం

- *పాఠశాల అభివృద్ధికి సన్నద్ధమవుతున్న స్థానిక యువత*
- *పిచ్చి మొక్కలు తొలగింపు*
- *క్రీడా మైదానం చదును పనులు ప్రారంభం*
- *ఇంటింటి ప్రచారం తో తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన*
- *16 నుంచి 40 వరకు పెరిగిన విద్యార్థుల సంఖ్య పంపు*
- *మరింతమంది చేరే అవకాశం*



పాఠశాలలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న పూర్వ విద్యార్థులు, యువత

చోడవరం : మండలంలోని గజపతినగరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఒకప్పుడు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థిని, విద్యార్థులతో కలకలలాడే ప్రభుత్వ పాఠశాల నేడు 16 స్థాయికి విద్యార్థుల సంఖ్య పడిపోవడంతో గ్రామ యువకులు, పాఠశాల పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నడుంబిగించారు. ప్రభుత్వ పాఠశాలను మళ్లీ గాడిలో పెట్టేందుకు, విద్యార్థుల సంఖ్య ను పెంచేందుకు వారు తీసుకునే చొరవ గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. స్థానిక యువత సుమారు 25 మంది ఆది, సోమవారాలు శ్రమదానం నిర్వహించి పాఠశాల ఆవరణలో గుబురుగా పేరుకు పోయిన పిచ్చి మొక్కలను తొలగించి ,విద్యార్థులు ఆటపాటలకు జెసిబి సహాయంతో క్రీడా మైదానం చదును చేసే పనులు చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడంతో గ్రామంలో తల్లిదండ్రుల ఇంటింటికి వెళ్లి వారి పిల్లలను ప్రభుత్వ పాఠ శాలలో చేరే విధంగా అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించారు. దీంతో పాఠశాలలో 16 గా ఉన్న విద్యార్థుల సంఖ్యను 40 వరకు చేరడం జరిగింది అని, భవిష్యత్తులో మరింత మంది ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయ్యే విధంగా పాఠశాలలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని పూర్వ విద్యార్థులు ,స్థానిక యువత పేర్కొన్నారు.

ఇందుకోసం పాఠశాల అభివృద్ధికి స్థానిక యువకులతో కలిసి గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు తో కలసి కమిటీ ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని, పాఠశాలకు సంబంధించి ఏ విధమైన సహాయ సహకారాలు అందించేందుకైనా తాము సిద్ధంగా ఉన్నామని పూర్వ విద్యార్థులు, స్థానిక యువత పూర్తి ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు మరింత మంది ముందుకు రావాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం ద్వారా ప్రభుత్వం నుంచి రావలసిన గ్రాంట్లు మంజూరు చేసే అవకాశం ఉందని, ప్రస్తుతం పాఠశాలలో 40 మంది పిల్లలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని, మెరుగైన విద్యను అందిరొందుకు అవసరమైతే వాలంటీర్లు నియమించేలా చర్యలు తీసుకుంటామని, తమ పాఠశాల నుంచి ప్రతి ఏడాది నవోదయ, సైనిక్ స్కూల్, గురుకుల పాఠశాల కు విద్యార్థులు ఎంపికయ్యే లా తర్ఫీదు ఇచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసు కుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్జి నాగరాజు తెలిపారు.

# గ్రామ వాలంటీర్‌పై చర్యలు తీసుకోవాలి

**యు.చీడిపాలెం గ్రామస్థులు**



వాలంటీర్ అప్పారావు

కొయ్యూరు : మా అకౌంట్ల నుండి మా డబ్బులు కాజేసిన గ్రామ వాలంటీర్‌పై చర్యలు తీసుకోవాలని కొయ్యూరు మండలం యు.చీడిపాలెం గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యు.చీడిపాలెం గ్రామంలో 50 కుటుంబాలకు గాదె అప్పారావు అనే వ్యక్తి గ్రామ వాలంటీర్‌గా పని చేస్తున్నాడన్నారు. మాకు ఈ సంవత్సరం రైతు భరోసా, వైయస్సార్ చేయూత, పెన్షన్లు మా అకౌంట్లు నుండి మా డబ్బులు పోతున్నాయన్నారు. ఈ విషయంపై స్థానిక సర్పంచ్, పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదు చేశామన్నారు. దీంతో వారు వెంటనే స్పందించి దీనిపై గ్రామసభ పెట్టి గ్రామస్థుల అందరి సమక్షంలో విచారణ జరిపించారన్నారు. ఈ విచారణలో ఆ క్లస్టర్ వాలంటీర్‌కి స్పైస్ మణి ఐడి ఉందని, ప్రభుత్వం పథకాల కోసమని అబద్దం చెప్పి వేలిముద్రలు వేయించి తన ఐడి ద్వారా కొంత మంది నుండి దాదాపు రూ.80వేల నుండి లక్ష రూపాయల వరకు రుణాలు కాజేసినట్లు అందరి సమక్షంలో ఒప్పుకోవడం జరిగిందన్నారు. అప్పారావు గత సంవత్సరం కూడా ఇలాగే 50వేల వరకు కాజేశారన్నారు. అప్పట్లో మేముపై అధికారులకు ఫిర్యాదు చేశామని, విచారణ కూడా జరిగిందన్నారు. కానీ మాకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. అప్పట్లో స్థానిక నాయకులు అతనికి కొమ్ముకాశారన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టు అధికారి ద్వారా మాకు న్యాయం చేయాలని కోరారు. ఒక గ్రామ వాలంటీర్ అయివుండి ప్రజలకు సహాయం చేయాల్సింది పోయి ప్రజలనే దోచుకున్నాడన్నారు. ఈ విధంగా చేయడం రెండు సార్లు అక్రమాలకు పాల్పడిన ఈ వాలంటీర్ గాదే అప్పారావును తక్షణమే విధుల నుండి తొలగించి శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, మమ్మల్ని మోసగించిన అతన్ని వెంటనే అరెస్టు చేసి మా డబ్బులు మాకు అందేలా చేసి న్యాయం చేయాలని చీడిపాలెం గ్రామస్థులు మడకం మల్లేస్, కురుసం ఆదిలక్ష్మి, తీగల అచ్చిరాజు, సాగిన అమ్మాజి, సాగిన జోగమ్మ, చెదల జోడ్డమ్మ, ఆళ్ల వెంకయమ్మ, కెచ్చెల పెదరాంబాబు, పర్గాల భాగ్యశ్రీ, చిన్నమ్మి తదితరులు కోరుతున్నారు.

# దృఢసంకల్పం, ఆత్మ విశ్వాసంతో విజయం

సర్పంచ్ లాలం లక్ష్మీ పైడికొండ



అచ్యుతాపురం : దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసంతో విజయం సాధించవచ్చునని వైసిపి నాయకులు, సర్పంచ్ లాలం లక్ష్మీ పైడికొండ అన్నారు. ఆదివారం భోగాపురం గ్రామంలో ఇటీవల కర్నూలులో జరిగిన రగ్బీ పోటిలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సర్పంచ్ అభినందించి షీల్డులు, సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రగ్బీ కోచ్ వెంకట్, తెలుగు పండిట్ అప్పారావు, యువకులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికులు ధర్నా



అచ్యుతాపురం : పారిశుధ్య కార్మికులకు బకాయి పడ్డ జీతాలు చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు డిమాండ్ చేశారు. సోమవారం మండల కార్యాలయం ముందు సిఐటియు, ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించి జీవో ప్రకారం జీతాలు పెంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ సెంటర్లు పర్యవేక్షణ

**జివియంసి 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు**



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రధాత పెద్దలు గౌరవ రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, గౌరవ నగర మేయర్, గౌరవ జివియంసి కమిషనర్ ఆదేశాలు మేరకు సోమవారం వార్డు కోవిడ్-19 స్పెషల్ వాక్స్‌నేషన్ లో భాగంగా ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం లో 208 సచివాలయంలో పర్యవేక్షించారు అలాగే ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావున వెంటనే 45 సం॥ నిండి ఉన్న ప్రజలు 5 సం॥లోపు ఉన్న బిడ్డ తల్లి ల కు మరియు ఫ్రంట్ లైన్ సిబ్బంది ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు కోరారు.

# ఎంఎస్ఎంఈ రంగం సమస్యలపై ఎంపీ మాధవి పార్లమెంట్‌లో గళం



మాట్లాడుతున్న ఎంపీ మాధవి

కొయ్యూరు : ఎంఎస్ఎంఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంట్‌లో అరకు ఎంపి గొడ్డేటి మాధవి గళం వినిపించారు.

సోమవారం పార్ల మెంట్‌లో గడిచిన ఏడాది కాలంలో కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎం ఈ రంగం బ్యాంకులతో ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పుడైనా సమీక్ష సమావేశం నిర్వహించిందాఅని పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించారు.

ఎంఎస్ఎంఈ రంగం ప్రత్యక్షంగా ఎదుర్కొం టున్న సమస్యలను అధిగమించడానికి బ్యాంకులతో ఎటువంటి సంస్కరణలు తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

# అటవీ ఉత్పత్తుల విలువను పెంచి గిరిజనులకు అధిక లాభాలు

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ**





అనంతగిరి : అటవీ ఉత్పత్తుల పైన జీవనం సాగిస్తున్న గిరిజనులకు అటవీ ఉత్పత్తుల విలువ పెంచి తద్వారా అధిక లాభాలు కలిగేలా చూసేందుకు పథకంలో భాగంగా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాల కృష్ణ, అన్నారు. మండలంలోని కొత్తూరు పంచాయతీ శివ లింగ పురం గ్రామంలో వన ధన్ వికాస కేంద్రాన్ని అరకు లోయ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా అడ్డాకుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం తో పాటు అడ్డాకులు కుట్టేందుకు మిషన్లను అక్కడ తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ పాడేరు ప్రాజెక్టు పరిధిలో 9కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. అడ్డాకులు చింతపండు ఉసిరి వంటి ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి మార్కెట్లో అధిక ధర వచ్చేలా ఆ ఆదాయంతో గిరిజనులు జీవనోపాధి మరింత మెరుగుపడేవిధంగా ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు మురళి డిపిఎమ్ సత్య నాయుడు ఎంపీడీవో నగేష్ తాసిల్దార్ ప్రసాద్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు నర్సింగరావు మండల వైసిపి నాయకులు గంగులు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రామలక్ష్మి సర్పంచ్ సీతయ్య ఉప సర్పంచ్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు,

## ఆదివాసీ ప్రాంతంలో సమస్యలను ఐటిడిఏ పిఒకు వివరించా



అర్జున్‌రెడ్డి

కొయ్యూరు : ఆదివాసీ ప్రాంతంలో సమస్యల కోసం పాడేరు ఐటీడీఏ పిఒ రోణంకి గోపాల కృష్ణను కలిసి చర్చించడం జరిగిందని జిల్లా సమాచార హక్కు చట్టం సభ్యులు అర్జున్ రెడ్డి తెలిపారు. వరి పంట నాట్లు సమయంలో దమ్ము ట్రాక్టర్లు నడపడం వల్ల రహదారులు తొందరగా గోతులు పడే అవకాశం ఉందని, కావునా ట్రాక్టర్లు పుల్ వీల్స్‌తో నడవకుండా చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. ఆదివాసీ ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా అక్రమ కట్టడాలు నిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ నిర్మాణాలు ఆపాలంటే, 11 మండలాల గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని చెప్పడం జరిగిందన్నారు. ఆదివాసీ ప్రాంతంలో ఆశా వర్కర్లు ఆరోగ్య సేవలు అందించడంలో అల సత్వం వహిస్తున్నారని, దీని వలన ఆదివాసీ ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని చెప్పడం జరిగిందని, చిన్న చిన్న ప్రాజెక్టు పనులు అంటే, చిన్న చిన్న కల్వర్టులు పేద ఆదివాసీలకు కాంట్రాక్టు ఇవ్వాలని, తద్వారా ఆదివాసీలకు కొంత ఉపాధి పొందే అవకాశం ఉందని చెప్పడం జరిగిందన్నారు. మారుమూల పల్లెల్లో రహదారులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, మంచినీరు సౌకర్యం కూడా లేని గ్రామాలు చాలా ఉన్నాయని చెప్పడం జరిగిందని అర్జున్‌రెడ్డి పేర్కొన్నారు.

# రత్నగిరి పై పేదలపెళ్ళికి పెద్ద వేదిక

- 4 కోట్ల వ్యయంతో మట్టే.శ్రీనివాస్ సెంట్రల్ ఎయిర్ కండీషన్డ్ కళ్యాణ మండపం - ఉచిన వివాహ వేదిక కు బుకింగ్స్ ప్రారంభం
- రూపాయి ఖర్చు లేకుండా ఏసి కళ్యాణ మండపంలో వివాహం - ఉచిత వివాహ మడపంలో మండపం,రెండు గదులు, కుర్చీలు, వివాహ సామగ్రీ ఉచితం





అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సత్యగిరి కొండపై లలిత ఇండస్ట్రీస్ అధినేత లలో ఒక్కరైన మట్టే.శ్రీనివాస్ సుమారు 4 కోట్ల వ్యయంతో సెంట్రల్ ఎయిర్ కండీసన్డ్ తో నిర్మించిన సత్య శ్రీనివాస ఉచిత ఏసి కల్యాణ మండపంలో వివాహాలు చేసుకునేందుకు దేవస్థానంలో బుకింగ్ ఆదివారం నుంచి అనగా ఈ నెల జూలై 25వ తేదీ నుండి ప్రారంభించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.వివాహం చేసుకునే వధూ,వరులుకి విధిగా తెల్ల రేషన్ కార్డ్ కలిగి ఉండాలని నిబంధన పెట్టారు.పెళ్లి చేసుకునేవారికి సిఆర్వో కార్యాలయంలో మండపంలో నంబరు ను కేటాయిస్తారు.ఈ విధంగా నెంబరు కేటాయించిన వారికి

వివాహ డెకరేషన్ మండపం, పెళ్లి పీటలు,వదూ,వరులు ఇద్దరికీ చెరొక గది,కుర్చీలు ఉచితంగా డోనార్ మట్టే శ్రీనివాస్ సమకూర్చారు. వివాహం చేసుకునేవారు ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వామిఅమ్మవార్ల ఆశీర్వచనం పొందాలని దాత శ్రీనివాస్ కోరారు.అయితే ఈ వివాహ మండలంలో ఒకేసారి 12 వివాహాలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. అందమైన మండపాలను కొలువుదీర్చారు.ఈ మండలంలో పెండ్లి కుమారుడు,పెండ్లి కుమార్తె కు కలిపి రెండు గదులు కేటాయిస్తారు.అదేవిధంగా పెళ్లిపీటలు, వివాహానికి అవసరమైన పాత్రలు, పాదుకలు,కాడె, జంఖానా, కుర్చీలు కూడా దాత మట్టే.శ్రీనివాస్ సమకూర్చారు. పేదల పెళ్లి సాదాసీదాగా కాకుండా ఉన్నంతలో అద్భుతంగా జరగాలనే ఆశతో ఈ ఏర్పాటు చేసినట్లు దాత శ్రీనివాస్ తెలిపారు. అధునాతనమైన ఈ కళ్యాణ వేదిక ఈనెల 16వ తేదీన టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ప్రారంభించగా వివాహాలు చేసుకొని వారి కోసం దేవస్థాన అధికారులు ఆదివారం నుండి బుకింగ్ ప్రారంభించారు.ఈ కళ్యాణ మండపం లో వివాహములు చేసుకోదలచిన వారు సంబంధిత పత్రాలు సమర్పిస్తే ఆయా తేదీలలో మండపాలు బుక్ చేస్తామని దేవస్థానం అధికారులు తెలుపుచున్నారు. ఏసి ఉచిత కళ్యాణ మండపంలో వివాహాలు చేసుకునే వారు బుకింగ్ చేసుకొనుటకు లగ్న పత్రిక, వధూవరుల ఆధార్ జిరాక్స్, వారి తల్లిదండ్రుల ఆధార్ జిరాక్స్ ను రత్న గిరి పై ఉన్న సిఆర్వో కార్యాలయంలో అందజేస్తే వారికి ఉచిత కళ్యాణ వేదిక నెంబరు ను కేటాయిస్తారు. ఈ నెంబరు ను ఉచిత కళ్యాణ వేదిక వద్ద చూపించి వివాహ సామగ్రి పొందవచ్చు.ఈ మొత్తం ప్రక్రియలో ఎవరికి ఏ విధమైన రుసుమును చెల్లించవలసిన అవసరం లేదని దేవస్థానం అధికారులు చెబుతున్నారు.

# పెద్దాపురం సాహిత్యానికి అక్షర రూపం

## పెద్దాపురం సాహితీ మూర్తులు పుస్తకావిష్కరణలో వక్తలు



పెద్దాపురం : సాహిత్యానికి అక్షరరూపమే జ్యోస్యుల కృష్ణ బాబు రాసిన పెద్దాపురం సాహితీ మూర్తుల పుస్తకమని వక్తలు కొనియాడారు. పెద్దాపురంలో ఆనాటి ఏనుగు లక్ష్మణ కవి నుండి ఈనాటి వంగలపూడి శివకృష్ణవరకూ ఉన్న సుమారు 100 మంది కవులను, వారి సాహిత్యాని పరిచయం చేస్తూ ప్రజలకు పుస్తకరూపంలో అందించారు. పుస్తకం ఆవిష్కర యాసలపు సూర్యారావు భవన్‌లో మహా రాణి కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ రావు ప్రభాకరరావు అధ్యక్షతన ఆవిష్కరణ సభ జరిగింది. పుస్తకాన్ని పెద్దాపురం ఛైర్‌ఫర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృబాషను గౌరవించడం లోనూ మనం ముందుడాలని, మాతృబాషలో మనందరికి సాహిత్యాని అందించిన అందర్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. గజల్స్ రచయిత, విశ్రాంత ప్రినిపల్ రెంటాల వెంకటేశ్వరరావు పుస్తకాన్ని సమిక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాన్ని దాదాపు 5 సంవత్సరాలు కృషి చేసి పుస్తకాన్ని ప్రజలకు అందించారని అన్నారు. ప్రజల కోసం సాహిత్యాన్ని, ప్రజల చరిత్రను సాహిత్యంగా రాసిన వారిని చరిత్రలో నిలపడం కోసం చేసిన ప్రయత్నమే ఇదని కొనియాడారు. ఇలాంటి ప్రయత్నాలు నిరంతరం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పుస్తకంతో పెద్దాపురం సాహిత్యం సుసంపన్నం అవుతుందని, ఎంతో మంది యువకవులకు స్ఫూర్తి నిస్తుందని అన్నారు. ఎన్నో పుస్తకాలు ఉన్నా ఒక ఊరు చరిత్రను మన ముందు ఉంచిన పుస్తకం అని అన్నారు. అలాగే మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నెక్కంటి సాయి ప్రసాద్ మాట్లాడుతూ మా పాలకమండలి కాలంలో పుస్తకావిష్కరణ జరగడం, పెద్దాపురం చరిత్రక, సాహిత్య అంశాలతో మాకు అందించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సాహితీ స్రవంతి చేసే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అభ్యుదయ కవి చల్లా విశ్వనాథం, మహారాణి కళాశాల ప్రిన్సిపల్ వీరయ్య చౌదరిసీనియర్‌కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్, సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ లు ప్రసంగించారు. పుస్తక రచయిత జోశ్యుల కృష్ణబాబుని పలువురు శాలువా, పూలమాలలతోసత్కరించారు. కార్యక్రమానికి సాహితీ స్రవంతి కోశాదికారి వంగలపూడి శివకృష్ణ స్వాగతం పలకగా, సహాయ కార్యదర్శి పూడి శ్రీనివాస్ వందన సమర్పణ చేసారు. సలాది సాయి సత్యనారాయణ, ఎస్.ఎమ్.ఎస్ జిల్లా అధ్యక్షులు ముక్తార్, ఆలీ, మన పెద్దాపుర ఎప్‌బి అడ్మిన్ నరేష్ పెదిరెడ్డి, శేఖర్, సిఐటియు నాయకులు క్రాంతి కుమార్, శ్రీనివాస్, సలాది సాయి సత్యనారాయణ, ఉప్పిటి రవి, అరుణలు లు పాల్గోన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు డి.కృష్ణ, రాంబాబు, సత్యనారాయణ, వీర్రాజు, అమృత, నమ్రత, హుసేన్, అఖిలా అభ్యుదయ గీతాలను ఆలపించారు. రెవిన్యూ డివిజనల అధికారి సందేశాన్ని పంపించారు.

# దీర్ఘకాలిక ఉద్యోగులను బదిలీ చేయడంలో అలసత్వం ఎందుకో

- జిల్లా అధికారులు తీరుపై వ్య. కా.స ఆరోపణ
- రాజకీయ వత్తిళ్ళేకారణమా
- పిహెచ్‌సి నిర్వహణ పట్ల నిర్లక్ష్య ధోరణి తగదు








దేవరాపల్లి : మండల కేంద్రమైన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధీర్గకాలికంగా18 సంవత్సరాల నుంచి ఉద్యోగంచేస్తున్న వారిని వెంటనే బదిలీ చేయాలని, రెండవ డాక్టర్ డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి మరమ్మతు పనులు వెంటనే చేయాలనిఆంధ్రప్రదేశ్ వ్వవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. దేవరాపల్లి మండల కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని ఏరోజు కూలిపోతుందోనని సిబ్బంది, రోగులు తీవ్ర ఆందోళన చేందుతున్నారని తెలిపారు.రోజు వందలాది మందికి ఉచిత వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రిని ఇంత నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. మేడిపండు చందంగా ప్రభుత్వ ఆసుపత్రిల తీరు ఉందని ఆరోపించారు. దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతి సంవత్సంరం పైకి రంగులు వేస్తారు లోపల చిన్నపాటి వర్షం వచ్చిన మొత్తం ఆసుపత్రి తడిసి ముద్దఅయ్యిపోతుందని వాపోయారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురిఅవుతున్నారని అన్నారు. ప్రస్తుతం కుండ ఉన్న స్థలంలో ఫ్రిజ్ ఉండేదని మరమత్తు పేరుతో దాన్ని మాయం చేసి మంచినీటికి చిన్నిపాటి కుండతో నీళ్ళు పెడుతున్నారని తెలిపారు.

రోజు వంద లాది మంది రోగులు, సిబ్బంది మంచినీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫేన్లు, లైట్లు పరిస్థితి మరి దారుణమన్నారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేక పోవడంతో రోగులు ప్రవేటు వైద్యం పట్ల మొగ్గ చూపుతున్నారన్నారు. ఆసుపత్రిని రీపెరు చేయాలని అనేక సార్లు ఆందోళన చేసిన ప్రభుత్వానికి, అధికారులుకు చీమకుట్టీనట్లైనా లేదన్నారు. దీనిపై 30/3/2021న మేడికల్ & వాల్త్ ప్రేమరి వేల్పర్ డిమాండ్ అనిల్ కూమార్ సింగల్ ఐఏఎస్‌కు పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు దీనిపై దర్యాప్తు జరిగిన ధర్యాప్తు నీవెదికను అదికారులు చేత్తబుట్టలో వేసారని తెలిపారు.

ఇంతటి దుర్మార్గం మరోకటి లెదన్నారు, 2001 లో 24 గంటలు ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి ఇద్దరు డాక్టర్లును ప్రభుత్వ నిమించిందని కాని ఎప్పుడు ఇద్దరు డాక్టర్లు సక్రమంగా ఉండడం లేదన్నారు ప్రతి ఆదివారం దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ రావకపోవడం వలన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆదివారం దేవరాపల్లి సంతకావడం రోగులు తాకిడి ఎక్కువ ఉందని కానిడాక్టర్ ఆదివారం ఆసుపత్రికి రావకపోవడంవలన రోగులు ఆదివారం సేలవుగా గర్తించి ఆసుపత్రికి రావడం లేదన్నారు ఆదివారం డాక్టర్ అందుబాటులో ఉండాలని డిమాండ్ చేసారు కొంతకాలం క్రితం రెండవడాక్టర్ ను నియమించిన కొంతకాలానికే డిప్యూటీషన్ పై పంపించేయడం,జరిగిందని దీనివలన రాత్రి పూట వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డీప్యూటేషన్ రద్దు చేసీ డాక్టరును వెనుకకు,రప్పించాలి డిమాండ్ చేసారు. వెంటనే దీర్ఘకాలిక ఉద్యోగులును వెంటనే బదిలి చేయాలని,దేవరాపల్లి ఆసుపత్రిని వెంటనే రీపెరెంగు పనులు చేపాట్టాలని వెంకన్న కోరారు.

# గో సంరక్షణ పాలసీని ఏయూ ప్రకటించాలి

- కమిటీ వేసి కాలయాపన చేయడం సరికాదు
- ప్రత్యేక భద్రతాధికారి ఖాన్ పై చర్యలు తీసుకోవాలి
- జనసేన ఫ్లోర్ లీడర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్



మద్దిలపాలెం : ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక భద్రతా అధికారి గా దొడ్డిదారిన ప్రవేశించి ఉద్యోగులనే గాక చుట్టుపక్కల వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్న రిటైర్డ్ పోలీస్ అధికారి ఖాన్ పై ఇప్పటికీ విశ్వవిద్యాలయ అధికారులు చర్యలు తీసుకోకపోవటం దారుణమని జనసేన ఫ్లోర్ లీడర్ డిమాండ్ చేసారు. నాలుగు రోజుల క్రితం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోకి ఒక గోమాత ప్రవేశించిందన్న కారణంగా దానిని హతమార్చి, యజమాని కి తెలియజేయకుండా రహస్యం గా ఖననం చేసిన ఖాన్ బృందంపై ఇప్పటికి విశ్వవిద్యాలయం అధికారులు ఎందుకు పెదవి విప్పటం లేదని ప్రశ్నించారు. . ఖాన్ బృందం అరాచకాలపై పరిసర ప్రాంతాల గోపోషకులైన యాదవులు నిరసన వ్యక్తం చేస్తున్న కనీస చర్యలకు విశ్వవిద్యాలయ అధికారులు ఉపక్రమించ లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఏయూలో గోవధ జరిగిన తీరుపై సీసీటీవీ ఫుటేజీని మూర్తి యాదవ్ సోమవారం మీడియాకు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాన్ నేతృత్వంలోని బృందం గోమాతను విశ్వవిద్యాలయ ప్రాంగణం లోనే ఖననం చేసినట్లు తెలిసినా ఎవరిపైనా చర్యలు తీసుకోకపోగా, అందుకు విరుద్ధంగా వారిని రక్షించేందుకు మొక్కుబడిగా ఒక కమిటీని వేసి కాలయాపన చేసేందుకు విశ్వవిద్యాలయ ప్రయత్నాలు చేస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నిబంధనల ప్రకారం వర్సిటీ అధికారులే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సి ఉండగా, . ఖాన్ బృందం గోమాత నిర్బంధంలోకి తీసుకుని చంపడం ఒక నేరమైతే, సంబంధిత పోలీస్స్టేషన్కు తెలియజేయకుండా విశ్వవిద్యాలయం పరిధిలో ఖననం చేయడం మరో నేరమని ఆరోపించారు. జరిగిన సంఘటనపై కనీస చర్యలు మాని కమిటీల పేరుతో కాలయాపన చేయడం ఇక్కడ అధికారులకు అలవాటేనని విమర్శించారు. . జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తం చేయడం గాని, గోమాత యజమానికి నష్టపరిహారం చెల్లించడం గానీ చేయకపోవడం విచారకరమన్నారు. , పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమవుతున్న పోలీసులు సుమోటోగా కేసు తీసుకోకుండా కాలక్షేపం చేయటం కూడా అనుమానాలను కలిగిస్తోంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అసలైన వారిని ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు జరగకుండా చూడటంతోపాటు పసుపోషణే ప్రధాన జీవనాధారంగా బతుకుతున్న విశ్వవిద్యాలయం చుట్టూ ఉన్న యాదవులకు రక్షణ కల్పించాలని కోరుతున్నాము. పొరపాటున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో కి ప్రవేశించిన కారణంగా నోరులేని పశువులు పై జరిమానాలు విధించే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఏయూ పరిసర ప్రాంతాల్లో ఎక్కువమంది గో సంరక్షణ మీద గో ఆధారిత జీవితం గడుపుతున్నారని, .. వారి యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక శాశ్వత గోరక్షణ పరిరక్షణ విధానాన్ని ప్రకటించాలని మూర్తి యాదవ్ డిమాండ్ చేసారు. ముఖ్యంగా ఆవులు ఇబ్బందిపెట్టే చర్యలు గానీ ఆవులు హింసించే చర్యలు గానీ జరగకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ఖచ్చితంగా వైస్ ఛాన్సలర్ మీద ఉందని స్పష్టం చేసారు. అయినా ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో వచ్చిన ఆవుల వల్ల యూనివర్సిటీ కి వచ్చే నష్టం ఏంటని ప్రశ్నించారు. వాటివల్ల ఆస్తులు ధ్వంసం జరిగిందా.. యూనివర్సిటీ భవనాలు ఏమన్నా ఇబ్బంది కలిగిందా... నోరులేని మూగజీవాలను పట్లే ఎందుకు ఈ విధానమని నిలదీసారు. ఆవులు యూనివర్సిటీలకు వస్తే ఫైన్ చెల్లించి అప్పుడు కానీ ఆవును విడిచిపెట్టడం పోవడం దురదృష్టకరమన్నారు. మనుషులకు వేసినట్టు మూగజీవాలు కూడా ఫైన్ వేసే విధానం విడ్డూరంగా ఉందని ఏద్దేవా చేసారు. కనీస ఇకనైనా యూనివర్సిటీ యాజమాన్యం వైఖరి మార్చుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



శ్రీకాకుళం జిల్లా నరసన్న పేట నియోజకవర్గం సత్యవరం గ్రామం లో ఇప్పిలి అప్పన్న చేనిపోవడం జరిగింది. వైఎస్ఆర్ భీమా 100,000 వచ్చింది. అందులో భాగంగా దహన సంస్కారాల కోసం 10,000 రూపాయలు నరసన్న పేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, గ్రామ పెద్దలు అయిన ఆరంగి మురళీధర్, వార్డు సభ్యులు ఇప్పిలి నీలంరాజు,సీర లక్ష్మీనారాయణ మరియు కార్యకర్తలు సమక్షమం లో ఇవ్వడం జరిగినది.మిగిలిన 90,000 రూపాయలు నామినీ ఇప్పిలి ఆదిలక్ష్మి అకౌంట్ లో పడతాయి. అని వెల్ఫేర్ ఇమామ్ చెప్పారు.

ఆర్డీవో కార్యాలయంలో స్పందన ప్రజా సమస్యల వేదిక లో ఆర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీవో ఎస్. మల్లిబాబు



# ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను వేగవంతం చేయండి

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్**



అమరావతి: రాష్ట్రంలో మంజూరైన 7 ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యా నాథ్ దాస్ ఆదేశించారు. నూతనంగా మంజూరైన ఫిషింగ్ హార్బర్ల పై హైలెవల్ కమిటీ సమావేశం సోమవారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయంలో సిఎస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా మంజూరైన ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శంఖు స్థాపన చేసిన నేపథ్యంలో ఇప్పటికే మొదటిదశ కింద చేపట్టిన ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను వేగవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యా నాథ్ దాస్ ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీల అధికారులను ఆదేశించారు.

ఈ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే అప్పగించడం తోపాటు మిగతా అవసరమైన భూమిని త్వరితగతిన సేకరించాలని వీడియో సమావేశం ద్వారా పాల్గొన్న సంబంధిత కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఇంకా వీటి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై సిఎస్ కమిటీ సభ్యులు అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, మత్స్య శాఖ కమీషనర్ కన్నబాబు, ఆర్థిక శాఖ ఇఓ కార్యదర్శి సత్యనారాయణ, మైనార్టీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఇంతియాజ్,ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఒలింపిక్స్‌లో భారత్ విజయ పరంపర పై పద్మశ్రీ

# డాక్టర్ కూటికుప్పల హర్షం



మురళీనగర్ : ఒలింపిక్స్ లో భారత క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనపరిచిన పై పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు హర్షం వ్యక్తం చేశారు. జపాన్లోని టోక్యోలో జరుగుతున్న ఒలింపిక్స్ లో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధు తో పాటు పలువురు క్రీడా కారులు విజేతలుగా నిలవడం శుభ పరిణామం అన్నారు. ఒలింపిక్స్ పథకాలు స్ఫూర్తిగా భారత యువత క్రీడలపై ఆసక్తి చూపాలని పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూ ర్యారావు సూచించారు.

# సీఎం జగన్‌ను కలిసిన శ్రీలంక డిప్యూటీ హై కమిషనర్



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో శ్రీలంక డిప్యూటీ హై కమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డి.వెంకటేశ్వరన్‌ను సీఎం వైఎస్ జగన్ శాలువాతో సత్కరించారు.

# కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ధర్నా



విశాఖపట్నం : అరుకు పాడేరు తోపాటు విశాఖ జిల్లా వివిధ పి.హెచ్సి సి.హెచ్సిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారామెడికల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని విశాఖపట్నంలో గల డీ.ఎం.అండ్.హెచ్.ఓ కార్యాలయం వద్ద ఉద్యోగులు వివిధ సంఘాల నేతృత్వంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ సంవత్సరాలు తరబడి విధులు నిర్వహిస్తున్న నేటికీ రెగ్యులర్ చేయలేదు.ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం తక్షణమే రెగ్యులర్ చేయాలని ఆందోళన చేపట్టారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

అమరావతి: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాకినాడ మున్సిపల్ కమిషనర్‌గా స్వప్నిల్ దినకర్, చిత్తూరు జాయింట్ కలెక్టర్‌గా రాజబాబు, సెర్ప్ సీఈవోగా ఇంతియాజ్ అహ్మద్‌లను నియమించింది. మైనారిటీ సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శిగా గంధం చంద్రుడు, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్‌గా సుమిత్ కుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పశ్చిమ గోదావరి జాయింట్ కలెక్టర్‌గా బి.ఆర్. అంబేద్కర్‌ను నియమించడంతోపాటు సీసీఎల్ఏ అప్పీల్ డైరెక్టర్‌గా ఇంతియాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది.

# నెడ్ క్యాప్ చైర్మెన్ కె.కె రాజు కు శుభాకాంక్షలు వెల్లువ



సీతమ్మధార : నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమితులైన కె.కె రాజు కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ శాసన సభ్యులు ఎస్.ఏ.రెహ్మాన్ పలువురు ముస్లిం పెద్దలు మరియు నియోజకవర్గానికి చెందిన పలువరు సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,14వార్డు కార్పొరేటర్ కశారి అనిల్ కుమార్ రాజు,షరీఫ్,షేఖ్ జుబేర్,ధర్మ, హాబీబ్, బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

# 'డయల్ యువర్ మేయర్' మరియు 'స్పందన' కార్యక్రమములు నిర్వహించిన మేయర్



విశాఖపట్నం : డయల్ యువర్ మేయర్ కార్యక్రమంనకు 34 ఫోన్ కాల్స్, స్పందనలో 28 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరం నుండి ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు స్పందన కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో రెండవ జోనుకు 07, మూడవ జోనుకు 05, నాలుగవ జోనుకు 02, అయిదవ జోనుకు 04, ఆరవ జోనుకు 08, ఎనిమిదవ జోనుకు 08, మొత్తము 34 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించిన 28 ఫిర్యాదులు: స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 05, మూడవ జోనుకు 03, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 05, ఆరవ జోనుకు 06, ఏడవ జోనుకు 01, ఎనిమిదవ జోనుకు 04, మొత్తము 28 ఫిర్యాదులు స్వీకరిం చారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన మేయర్ మరియు కమీషనర్ ఉన్నతాది . కారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందు కుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, డా. వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, జె.డి.(అమృత్) విజయ భారతి, డి.సి.(ఆర్) నల్లనయ్య, ఎ.డి.హెచ్. ఎం. దామోదర రావు, యు.సి.డి.(పి.డి.) వై. శ్రీనివాస రావు, ఎఫ్.ఎ ఏ.ఒ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక, సిటీ ప్లానర్ ప్రభాకర్, డి.సి.పి.లు, పర్యవేక్షక ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సింహగిరి పై కళ్యాణ మండపానికి కొత్త 'కళ'



సింహాచలం:శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని కల్యాణ మండపానికి నూతన కళ సంతరించుకుంది దేవస్థానం ఈ ఓ సూర్యకళ ఆదేశాలమేరకు ఇప్పటికే ఆలయంలోని శిల్పకళకు కొత్త"కళ" వచ్చింది. నరసింహ రూపాలతోపాటు ప్రాచీన శిల్పాలన్నీ మిలమిలా మెరుస్తున్నాయి. ఇప్పుడు కల్యాణ మండపం కూడా కొత్త కళతో కళకలలాడిపోతుంది ఈ ఓ గారి సూచన మేరకు ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు రత్నం తన స్నేహితురాళ్లను పిలిపించి కల్యాణ మండపంలో కళ్యాణం ముగ్గులు పెట్టారు పెయింటింగ్స్ వేశారు. దేవస్థానంలో ఎక్కడ అవసరమైతే అక్కడ పెయింటింగ్స్ ముగ్గులు పెడతానని రత్నం చెప్పారు. నాలుగు రోజుల క్రితమే దేవస్థానంలో ముగ్గులు పెయింటింగ్స్ వేస్తానని ఈ ఓ గారితో చర్చించారు ఏదైనా శాస్త్రం సంప్రదాయం ప్రకారమే చెయ్యాలని రత్నం కు సూచించారు. కల్యాణ మండపంలోను కిందపైనున్న "గోకులం" లోను సాంప్రదాయ ముగ్గులు పెయింటింగ్స్ వేయాలన్న ఈ ఓ సూర్యకళ సూచన మేరకు రత్నం బృందం ముందుకెళ్తోంది. గోకులం పైకప్పు కొత్తది వేస్తున్నారు అనక అక్కడకూడా ముగ్గులువేసి కొత్త 'కళ' తీసుకొస్తామని చెప్పారు. దీనికయ్యే ఖర్చును ప్రత్యేక ఆహ్వానితురాలే భరిస్తున్నారు. స్వామివారి సేవలో తరిస్తున్నారు.

దేవాలయం వెలుపల ఉన్న గోడలపై శంకు చక్ర తిరునామాల పెయింటింగ్స్ వేయించే అంశాన్నికూడా పరిశీలిస్తున్నారు అటు శిల్పాలను ప్రత్యేక స్వామివారికి ప్రీతిపాత్రమైన సంపెంగ తైలాలతో మెరిపింపజేస్తున్నారు. ఇదో నిరంతర ప్రక్రియగా మారింది



# జిల్లాలో ప్రారంభమైన స్పందన కార్యక్రమం

## సోమవారం స్పందన లో అందిన ఫిర్యాదులు 229..



విశాఖపట్నం : జిల్లా కలక్టరేట్ నందు స్పందన కార్యక్రమాన్ని ఈ రోజు ఉదయం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్.వేణు గోపాల్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కారణంగా నిలిచిన కార్యక్రమము ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ఈ రోజు తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. చాలా కార్యాలయాల్లో పలు ఫిర్యాదులు పెండింగులో ఉన్నాయని, అధికారులువాటిని పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ విషయంలో అవసరమైతే డివిజన్ , మండల స్థాయి అధికారులతో చర్చించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నిస్తోందన్నారు. ప్రతి పిటిషన్ పైన కాలపరిమితి లోగా పరిశిలించి పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో క్వాలిటీ డిస్పోజల్ ముఖ్య మన్నారు. తీసుకున్న చర్యలను ముఖ్య మంత్రి కార్యాలయం నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది కోవిడ్ నిబంధనలు తప్ప నిసరిగా పాటించాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వారు స్వీకరించి వాటిపై అధికారుల తో చర్చించారు. సోమవారం జరిగిన స్పందన లో 229 పిటీషన్ లను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు,, జె. సి( హౌసింగ్) కల్పనా కుమారి,, డి. సి. పి. గౌతమి శాలి,, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు ఏఐసిటిఈ గుర్తింపు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు ఏఐసిటిఈ గుర్తింపు లభించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు సోమవారం ఏయూకు చేరినట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. సోమవారం ఉత్తర్వుల ప్రతులను మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు తన కార్యాలయంలో అందజేసి, అభినందించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేసామని, దానికి ఆయన పెద్దమనసుతో అనుమతి మంజూరు చేసారని గుర్తుచేసుకున్నారు. నేడు దాదాపు దశాబ్ధ కాలం తరువాత ఏఐసీటీఇ గుర్తింపును పొందడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్యులను వీసీ అభినందించారు. బోధన, ఉపాధి కల్పనలో మహిళా ఇంజనీరిగ్ కళాశాల మెరుగైన ప్రగతిని సాధిస్తోందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి, పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీల దేవి, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com